
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 12, ఫిబ్రవరి 2026 పేజీలు:4




# వనపర్తి మున్సిపాల్టీలో కాంగ్రెస్ పైచేయి







- మున్సిపాల్టీలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్‌కే కైవసం
- 10స్థానాలలో పట్టు నిలుపుకోనున్న బీఆర్ఎస్
- 4 స్థానాలతో సరిపెట్టుకోనున్న బీజేపీ
- సీనియర్ జర్నలిస్టు ఫోరం (ఎస్‌జెఎఫ్) ఎగ్జిట్ పోల్ సర్వేలో వెల్లడి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్
(జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)-ఫిబ్రవరి11:

**వనపర్తి మునిసిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకోనుంది.** ఈ మేరకు బుధవారం జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో ఓటర్లు అధికార కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపినట్లు సీనియర్ జర్నలిస్టు ఫోరం ఎగ్జిట్ పోల్ సర్వేలో వెల్లడయింది. వనపర్తి లో మొత్తం 33 వార్డులు ఉండగా 17 కు పైగా స్థానాలను ఏ పార్టీ కైవసం చేసుకుంటే ఆ పార్టీకే అధికార మున్సిపల్ పీఠం దక్కనుంది. ఈ నేపథ్యంలో మునిసిపల్ ఎన్నికల్లో 14 నుంచి 18 స్థానాల వరకు కాంగ్రెస్ కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నట్లు బుధవారం రాత్రి ఎగ్జిట్ పోల్ సర్వేలో వెల్లడైంది. అధికార పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని వార్డుల్లో మెరుగైన వసతులు సమకూరుతా యని ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు క్షేత్రస్థాయిలో వెల్లడైంది. బిఆర్ఎస్ 8 నుంచి 12 లోపు స్థానాలను కైవసం చేసుకొనుండగా 10 ఏళ్ల తర్వాత సిపిఎం ఒక స్థానంతో పట్టు నిలుపుకుంటుందని,

మిగతా 2లో..

# హస్తం ఖాతాలోకి తొర్రూరు మున్సిపాలిటీ!




- మొత్తం 16 వార్డులు.. కాంగ్రెస్ 10నుండి12 స్థానాలు కైవసం చేసుకునే అవకాశం..
- 4 నుంచి 6స్థానాలలో సరిపెట్టుకోనున్న బీఆర్ఎస్
- 'ఫోకస్ టీవీ' ఎగ్జిట్ పోల్ సర్వేలో వెల్లడి
- 5 మరియు 6 వార్డులలో నెలకొన్న ఉత్కంఠ
- 77.99% ఓట్లు పోలైనట్లు అధికార వర్గాల వెల్లడి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 11:

**ఈసారి తొర్రూరు మునిసిపాలిటీలో** ఎన్నికల ప్రక్రియ రసవత్తరంగా సాగింది. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మొత్తం 16 వార్డులు ఉండగా.. బుధవారం జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ 10 నుండి12 స్థానాలను గెలిచే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఫోకస్ టీవీ ఎగ్జిట్ పోల్ సర్వేలో వెళ్లడయింది. బుధవారం రాత్రి ఫోకస్ టీవీ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ సర్వేలో పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని వార్డుల్లో మెరుగైన

మిగతా 2లో..

# వనపర్తి మునిసిపాలిటీలో కాంగ్రెస్ పైచేయి




(మొదటి పేజీ తరువాయి)

బిజెపి ఆరు ఏళ్ల తర్వాత నాలుగు స్థానాలకు చేరుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. కొన్ని ఎగ్జిట్ పోల్ సర్వేలో కాంగ్రెస్ కు 16 నుంచి 22 వరకు వస్తాయని బిఆర్ఎస్ కు 8 నుంచి 11 లోపు వస్తాయని బిజెపికి మూడు స్థానాలు దక్కుతాయని రెండు చోట్ల స్వతంత్రులకు అవకాశం ఉంటుందని ఓ చోట సిపిఎం పుంజుకుంటుందని వెల్లడించింది. మరో సర్వేలో అధికార కాంగ్రెస్ బిఆర్ఎస్ కు సరి సమానంగా సీట్లు వచ్చే అవకాశం ఉందని బిజెపి అనూహ్యంగా పుంజుకుని కీ రోల్ గా మారుతుందని పలు సర్వేలు వెల్లడించాయి. ఏ సర్వేను పరిశీలించినా కాంగ్రెస్ అధిక స్థానాలు కైవసం చేసుకునే అవకాశాలు అత్యధికంగా కనిపిస్తున్నాయి.

## ఆ వార్డుల్లో గెలుపుపై ఉత్కంఠ

బిఆర్ఎస్ కీలక నాయకుల ఓటమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి క్షేత్రస్థాయి లో పావులు కదిపారు. ఈ మేరకు మునిసిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ఒకటవ వార్డు అభ్యర్థి కాగితాల లక్ష్మీ నారాయణ, 29వ వార్డు అభ్యర్థిని భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, 33వ వార్డు అభ్యర్థిని అలేఖ్య తిరుమల్‌తో పాటు తదితర వార్డుల్లో ప్రత్యర్థి పార్టీలను ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ వ్యూహం ఏ మేరకు ఫలిస్తుందో శుక్రవారం వెల్లడించే ఫలితాల తర్వాత తేలనుంది. ఆయా వార్డుల్లో గెలుపే లక్ష్యం గా కాంగ్రెస్ దూకుడు పెంచడంతో ఆ వార్డుల్లో కాంగ్రెస్ గెలుస్తుందా, బిఆర్ఎస్ నిలుస్తుందా అనే చర్చ పట్టణంలో, రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.



# హస్తం ఖాతాలోకి తొర్రూరు మునిసిపాలిటీ!

(మొదటి పేజీ తరువాయి)

సదుపాయాలు సమకూరయని భవిష్యత్తులో మరింత మౌలిక సమస్యలు పరిష్కారం అవుతయని వెల్లడించారు. ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గ చూపినట్లు క్షేత్రస్థాయిలో వెల్లడైంది. బిఆర్ఎస్ 4నుంచి 6స్థానాలను గెలుచుకోనున్నట్లు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. కాంగ్రెస్ అధిక స్థానాలు కైవసం చేసుకునే అవకాశాలు అత్యధికంగా కనిపిస్తున్నాయి.



చాపల బాపురెడ్డి
(5వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ అభ్యర్థి)

## 5, 6వ వార్డులలో నెలకొన్న ఉత్కంఠత

5, 6వ వార్డులలో చివరి వరకు ఉత్కంఠత నెలకొంది.ఈ వార్డులో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులు గతంలో సర్పంచ్‌గా పనిచేశారు. ఈ నేపథ్యంలో అందరి దష్టి ఈ రెండు వార్డులపై ఉన్నది. మరోపక్కా 5వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి చాపల బాపురెడ్డి,6వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పేదగాని కళావతి సోమయ్య, వీరి ఇద్దరిలో ఎవరికైన ఒకరికి చైర్మన్ పదవి దక్కె అవకాశం ఉన్నది. మీరు గెలుపుపై ఉత్కంఠ నేలకుంది, అయితే అధిష్ఠాం ఎవరికి చాన్స్ ఇస్తారనేది శుక్రవారం ఎన్నికల ఫలితాల అనంతరం తేలనుంది. ఆయా వార్డుల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ దూకుడు పెంచడంతో వార్డుల్లో కాంగ్రెస్ గెలుస్తుందని స్పష్టంగా కనిపించింది.

తొర్రూర్ మున్సిపాలిటీలో పోలింగ్ ముగిసేసరికి 77.99% శాతం ఓట్లు పోలాయినట్లు అధికారులు వెల్లడించారు.దీనిలో పురుషులు 8134 స్త్రీలు 8588,మొత్తం పోలయిన ఓట్లు...16730 అధికార వర్గాలు వెల్లడించాయి. గతంలో కన్నా ఈ సారి పోలింగ్ శాతం పెరిగినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం కొస్త మందకోడిగా ఉన్న మధ్యహ్నం వరకు వేగం పుంజుకుంది. పురుషులకన్నా స్త్రీలు ఎక్కువగా ఓట్లలో పాల్గొనడం విశేషం. అందుకు ప్రధాన కారణం ఉచిత బస్సు ప్రయాణం, జీరో కరెంట్ బిల్లు, సబ్సీడీ గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వం ఉద్యోగలు,ప్రధాన కారణమని పరిశీలకులు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ శ్రేణులో జోష్..

తొర్రూర్ మున్సిపాలిటీని తామే కైవసం చేసుకోనున్నామని అధికార పార్టీ చేసే సంక్షేమ కార్యక్రమాలు గెలిపిస్తాయని ధీమావ్యక్తం చేస్తున్నారు. కాగా నాయకులను, వార్డు కౌన్సిలర్లను, కార్యకర్తలను, టీపీసీసీ కప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిలు ఎప్పటికప్పుడు సమాయత్తం చేస్తు ముందుకు సాగారు. గెలుపేలక్ష్యంగా రెట్టించిన ఉత్సహంగా శ్రమించారు. వారి శ్రమ ఫలించనున్నట్లు ఎగ్జిట్ పోల్ సర్వేలో కనిపిస్తున్నాయి.



పేదగాని కళావతి సోమయ్య
(6వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ అభ్యర్థి)

# కల్వకుర్తిలోని పలు కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి.పాటిల్

- డిఎస్పి వెంకట్ రెడ్డితో కలిసి పరిశీలన

**కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 11:**

జిల్లాలో నిర్వహిస్తున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో ప్రజలు శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి.పాటిల్ అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని 7, 16, 17, 18 వార్డులలో గల పోలింగ్ కేంద్రాలలో గల పోలింగ్ సరళిని స్థానిక డిఎస్పి వెంకట్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, భారతదేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క భారతీయుడికి రాజ్యాంగం కల్పించిన ప్రధానమైన హక్కు ఓటు హక్కు అని, ఇలాంటి శక్తివంతమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయని ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, మనమందరం కలిసి పనిచేయాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల ఫలితాలు వచ్చాక విజయోత్సవ ర్యాలీల పేరిట ప్రజలకు ఇబ్బందులు సృష్టించవద్దని ఎస్పీ తెలిపారు.



# ప్రశాంతంగా మునిసిపల్ ఎన్నికల పోలింగ్

## పోలింగ్ శాతం 80.80 శాతం నమోదు

**కల్వకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 11:**

కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికలకు బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా ముగిసిందని మున్సిపల్ కమిషనర్ షేక్ మొహమ్మద్ తెలిపారు. కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా, ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగిందన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా సాగినట్లు ఆయన స్పష్టం చేశారు.

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధి లోని 22 వార్డులలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మున్సిపాలిటీ 22 వార్డులకు జరిగిన ఎన్నికలకు 44 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటరు ఐ.డీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని,

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు.

కొన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్ణీత సమయం అయినా సాయంత్రం 5 గంటకు పోలింగ్ ముగిసినప్పటికీ,



అప్పటికే లైన్లో ఉన్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఇందుకోసం గేట్లు మూసి, క్యూలైన్‌లో ఉన్న ప్రతి ఓటరు ఓటు వేసే వరకు పోలింగ్ కొనసాగించామని వివరించారు.

పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని, వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. ఈ నెల 13న ఉదయం 8.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని సిబ్బందికి సూచించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

కల్వకుర్తి మున్సిపాలిటీ లో పురుషులు 12975 మంది ఓటర్లకు గాను10444 మంది పురుషులు



ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా, 13048 మంది మహిళా ఓటర్లకు గాను10538 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఓటర్లు 26023, మంది ఉండగా, 21027, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.80, శాతం నమోదు అయిందన్నారు.

ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి, పోలీసు బందోబస్తు మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు.

# జాతీయ సదస్సులో పాల్గొన్న పరిశోధకుడు మహమ్మద్ లాల్ సాహెబ్

### పరిశోధన అంశంపై పేపర్ ప్రజెంటేషన్ చేయనున్న లాల్ సాహెబ్

### మహమ్మద్ లాల్ సాహెబ్ ను ప్రశంసించిన పలువురు మేధావులు

**తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఫిబ్రవరి 11**

కాకతీయ విశ్వవిద్యాలయం లో ఫిజికల్ ఎడ్యుకేషన్ పరిశోధకుడికి అరుదైన అవకాశం లభించడం అదృష్టం గా భావించాలని పలువురు మేధావులు అన్నారు. తొర్రూర్ మండలం, చీకటయపాలెం గ్రామము నుండి మధ్యతరగతి కుటుంబానికి చెందిన మహమ్మద్ అలిసాహెబ్ షబీన దంపతుల కుమారుడు మహమ్మద్ లాల్ సాహెబ్ అంతర్జాతీయ స్థాయిలో మరో గొప్ప గౌరవం దక్కింది .ఈ నెల 11 నుంచి 14 వరకు గోవా లోని రోసరీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్. నావెలిం గోవా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ లో జరుగనున్న ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సులో పాల్గోనామాని ఆహ్వానం అందుకున్నారు. ఈ సదస్సులో ఆయన ఎఫెక్ట్ ఆఫ్ ప్లేయమెట్రిక్ ట్రైనింగ్ అండ్ ఇంటర్వెల్ ట్రైనింగ్ ఆన్ సెలెక్టెడ్ మోటార్ ఫిట్నెస్ అండ్ పిజిసియోలాజికల్ కాంపోనెట్స్ అమింగ్ వాలీబాల్ ప్లేయర్స్ అనే అంశంపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. మహమ్మద్ లాల్ సాహెబ్ కాకతీయ విశ్వవిద్యాలయం లో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం మహమ్మద్ లాల్ సాహెబ్ కాకతీయ విశ్వవిద్యాలయం లో కిట్స్ వరంగల్ ప్రొఫెసర్ డా,,. పి.రమేష్ రెడ్డి పర్యవేక్షణ లో పరిశోధన కొనసాగిస్తున్నారు. స్థానిక స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయి కి ఎదుగుతున్న మహమ్మద్ లాల్ సాహెబ్ ప్రతిభ పై కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు, స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు గర్వపడుతున్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ విభజన సరైనదే

### స్వాగతించిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**హైదరాబాద్,ఫిబ్రవరి11(ఫోకస్ న్యూస్):**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ని తెలంగాణ ప్రభుత్వం మూడు వేర్వేరు కార్పొరేషన్లుగా విభజించింది. హైదరాబాద్‌ను మూడు డివిజన్లుగా మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. 'గ్రేటర్ హైదరాబాద్ ను మూడు కార్పొరేషన్లుగా విభజించడం ద్వారా నగరానికి మంచి జరగబోతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా.. ఇది ఆయన సొంతంగా తీసుకున్న నిర్ణయం కాదు. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి, విపక్షాల అభిప్రాయం తీసుకున్న తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తెలంగాణ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రాంతీయ కార్యాలయంలో నేరుగా సమస్యలు పరిష్కారం అవుతాయి. బీఆర్ఎస్ రాజకీయం కోసం మాట్లాడుతున్నారు. వాళ్లు అధికారంలో ఉన్న రోజుల్లో ఏమీ పట్టించుకోలేదు. రాజకీయాల కోసం ప్రతిపక్షాల విమర్శలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. వేగవంతమైన అభివృద్ధికి ఈ నిర్ణయం గొప్ప ఊతమిస్తుంది. సీఎం తీసుకున్న ఈ నిర్ణయం చరిత్రాత్మక నిర్ణయం.. దీన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నా' అని అన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణ పై అవగాహన సదస్సు

**తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఫిబ్రవరి 11**

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో హరిపిరాల గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాల నివారణపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలలో అవగాహన కల్పించారు మరియు మొబైల్ ను వాడుతున్న ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలి. తెలియని వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వచ్చి లాటరీ తగిలిందని బంపర్ ఆఫర్ వచ్చిందని మీ మీ అకౌంట్లో జమ చేస్తామని మాయమాటలు చెప్పి అకౌంట్ నెంబర్ పాన్ కార్డు నెంబర్ ఆధార్ నెంబర్ లాంటివి అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియపరచకూడదు సామాన్యుల కోసం కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద ఏడాదికి 20 రూపాయలు చెల్లిస్తే 2 లక్షల రూపాయలు ప్రమాద భీమ వర్తిస్తుందని ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా



ప్రయోజన పథకం రైతులకు క్రాప్ లోన్ సంవత్సరం లోపు రెన్యువల్ చేయించుకోవాలని, అకౌంట్ ఓపెన్ చేసి 10 సంవత్సరాలు దాటిన వారు మళ్ళీ కేవైసీ చేయించుకోవాలని ఇతర పథకాల పట్ల ప్రజల్లో పూర్తి అవగాహన చేసేలా గ్రామ ప్రజలతో సైబర్ నివారణల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అరిపిరాల గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్యాంక్ మేనేజర్ సీతారాములు, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు,బ్యాంక్ మిత్ర అరుణ్, సి ఎ వీరన్న, ఎఫ్ ఏ నరేష్, రాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భార్య స్టోర్‌లో చోరీ

## స్టోర్ ఉద్యోగి పనే అని గుర్తించిన పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి11(ఫోకస్ న్యూస్):

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సతీమణి అనుశ్రీ రెడ్డి నిర్వహిస్తున్న డిజైనర్ స్టోర్‌లో జరిగిన చోరీ కేసును బంజారాహిల్స్ పోలీసులు ఛేదించారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని ఎన్‌బీటీ నగర్‌లో ఓ డిజైనర్ స్టోర్‌ను అనుశ్రీ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఈనెల 6న ఆ స్టోర్‌లో ఓ చోరీ జరిగింది. ఈ స్టోర్‌లో హౌస్‌కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న అమీనుల్ హక్(38) ఈ చోరీకి పాల్పడ్డాడని పోలీసులు గుర్తించారు. అస్సాంకు చెందిన ఈ నిందితుడు కొన్ని నెలలుగా స్టోర్‌లో నమ్మకంగా పనిచేస్తున్నాడు. ఈ నెల 6న రాత్రివేళ పక్కా ప్రణాళికతో స్టోర్‌లోకి ప్రవేశించిన నిందితుడు.. సీసీటీవీ కెమెరాలకు చిక్కకుండా కిటికీ గుండా లోపలికి వెళ్లాడు. అక్కడ స్క్రూడ్రైవర్ సాయంతో లాకర్ తెరిచి రూ. 2.43 లక్షల నగదును చోరీ చేశాడు. దోచుకెళ్లిన ఆ సొమ్మును తన ఇంట్లోని డస్ట్‌బిన్‌లో దాచాడు. మరుసటి రోజుఉదయాన్నే డ్యూటీకి వచ్చిన అమీనుల్ హక్.. స్టోర్‌లో దొంగలు పడ్డారంటూ హడావుడి చేశాడు. సీసీటీవీ కెమెరాల్లో స్పష్టమైన ఆధారాలు లేకపోవడంతో పోలీసులు, క్లూస్ టీమ్ రంగంలోకి దిగింది. కిటికీ వద్ద లభించిన బూట్ల ముద్రలు కీలక ఆధారంగా నిలిచాయి. ఆ షూస్ ముద్రలు పూర్తిగా మ్యాచ్ కావడంతో అమీనుల్ హక్ గుట్టు రట్టయ్యింది. విచారణలో చోరీ చేసినట్లు అమీనుల్ హక్ అంగీకరించాడు. నిందితుడిని అరెస్ట్ చేసిన బంజారాహిల్స్ పోలీసులు.. అతడి నుంచి రూ. 2.30 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

# థాయి స్కూల్‌లో నరమేధం

## దుండగుడి కాల్పుల్లో 34మంది హతం

## మృతుల్లో 22మంది చిన్నారులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(ఫోకస్ న్యూస్):

దక్షిణ థాయిలాండ్ లో ఘోరం జరిగింది. బుధవారం మధ్యాహ్నం సోంగ్ఖా హ్యాట్ హెయ్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఓ సాయుధుడు కాల్పులకు తెగబడ్డాడు. నిందితుడు జరిపిన కాల్పుల్లో 22మంది చిన్నారులు సహా 34మంది మరణించారు. చాలా మందిని అతను బందీలుగా చేసుకున్నాడు. పాఠశాలలో కాల్పుల మోత వినపడగానే రోడ్డుపై జనాలు ఒక్కసారిగా పరుగులు పెట్టారు. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇంటర్నెట్ లో వైరల్ అవుతోంది. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అనేక మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల లోపల చిక్కుకున్నారని పోలీసులు తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు హాట్ యాయ్ పోలీసులు పాఠశాలను చుట్టుముట్టారు. సాయుధుడితో చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తున్నారు. కాల్పులు జరిపిన వ్యక్తికి 18 ఏళ్ల వయసు ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. పాఠశాల లోపల ఉన్న బందీలను సురక్షితంగా విడిపించేందుకు భద్రతా దళాలు ప్రస్తుతం ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. అయితే తరవాత అతను ఆత్మహత్య చేసుకున్నట్లు సమచారం.

# నరవణెళి పుస్తక వివాదం

## ప్రచురణ సంస్థ పెంగ్విన్‌కు నోటీసులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(ఫోకస్ న్యూస్):

భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుందే నరవణెళి రచించిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకం విడుదలకు ముందే సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతుండటం వివాదాస్పదమవుతోంది. దీనిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు తాజాగా పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియాకు నోటీసులు పంపారు. ప్రచురితం కాని పుస్తకానికి సంబంధించి పలు ప్రశ్నలు సంధిస్తూ వాటికి వివరణ ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. నరవణెళి పుస్తకం చుట్టూ నెలకొన్న వివాదంపై పెంగ్విన్ సంస్థ 24 గంటల్లో రెండుసార్లు సామాజిక మాధ్యమాల్లో వివరణ ఇచ్చింది. ఈ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని తొలుత పేర్కొంది. విడుదల కాబోతోన్న పుస్తకం, ప్రీ ఆర్డర్‌కు అందుబాటులో ఉన్న పుస్తకం, పబ్లిష్డ్ పుస్తకం ఒకటి కాదని మార్కెట్లో అన్ని చోట్ల అందుబాటులోకి వచ్చినప్పుడే పబ్లిష్డ్‌గా పరిగణించాలని రెండోసారి వివరణలో పేర్కొంది. నరవణెళి పుస్తకానికి సంబంధించి వచ్చిన ఒక ఆర్టికల్‌ను రాహుల్‌గాంధీ లోక్‌సభలో ప్రస్తావించడం వివాదానికి కారణమైంది. రాహుల్ చర్చలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోక్యం చేసుకుంటూ ఇంకా విడుదల కాని పుస్తకం గురించి ఎలా ప్రస్తావిస్తారని నిలదీశారు. పుస్తకానికి రక్షణ శాఖ అనుమతి అవసరం. అయితే అనుమతి ఇవ్వలేదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ గత వారం ఆ పుస్తకాన్ని పార్లమెంటు వెలుపల ప్రదర్శించడంతో వివాదం ముదిరింది. అయితే పెంగ్విన్ సంస్థ ఇచ్చి ప్రకటనను నరవణెళి సమర్థించారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపాలిటీ ఎన్నికలు

మెదక్ జిల్లా ఫోకస్ న్యూస్ ప్రతినిధి. సంగి. నరసింహులు

ఉమ్మడి మెదక్ జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలు తాజాగా కొనసాగింది అని మెదక్ జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికలు జరిగాయి. మెదక్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో కట్టుదిట్టమైన భద్రత నిర్వహించామని తెలియజేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐదు లక్షల 30 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 403 వార్డులు 865 కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా ఓటు హక్కు కలిగి ఉన్నవారు. ఐదు లక్షల 30 వేల మంది ఓటు హక్కు కలిగి ఉన్నారని తెలియజేశారు. ఈ మున్సిపాలిటీ ఎన్నికలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒక వెయ్యి 69 మంది పోలీస్ సిబ్బంది యంత్రంతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. అందోల్ , జోగిపేట, మున్సిపాలిటీ ఎన్నికల్లో 20 వార్డులో ఉండగా 32 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.



9వ వార్డు ను వ్యవసాయ మార్కెట్ వార్డులో ఏర్పాటు చేశారు. 9వ వార్డు పోలింగ్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు మంత్రిగారు మాట్లాడుతూ కాంగ్రెస్పై నమ్మకంతో, కాంగ్రెస్ చేసినటువంటి అభివృద్ధితో మున్సిపాలిటీలో అత్యధికంగా మెజార్టీతో సాధిస్తామని దీమంగా వ్యక్తం చేశారు.



సంగారెడ్డి జిల్లాలో 11 మున్సిపాలిటీలో 256 వార్డులు ఉండగా 341 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సంగారెడ్డి లో అక్కడక్కడ ఎదురు ముదురు సంఘటనలు జరిగాయి కానీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు ఉండగా 74 వార్డులు ఉన్నాయి. 143 కేంద్రాలు ఏర్పాటు చేశారు ఇందులో నమోదు అయిన శాతం మెదక్లో 71. 31 శాతం ఓటు నమోదు అయింది. నర్సాపూర్ లో 69.10% ఓటు నమోదు అయింది. తూప్రాన్ లో 71.50% ఓటు నమోదు అయింది. రామయంపేటలో 76.11% ఓటు నమోదు అయింది. ఇది మధ్యాహ్నం మూడు గంటల వరకు అందిన సమాచారం . ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐదు లక్షల 30 వేల మంది ఓటు హక్కును బుధవారం నాడు వినియోగించుకున్నారు. అని అధికారులు తెలియజేశారు.

# సైబరాబాద్‌లో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు

## ఎన్నికల తీరును పరిశీలించిన కమిషనర్ రమేశ్

హైదరాబాద్,ఫిబ్రవరి11(ఫోకస్ న్యూస్):

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో బందోబస్తు, తీరును సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. సీపీ ముందుగా కుత్బుల్లాపూర్ జోన్ లోని మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఎల్లంపేట మున్సిపాలిటీలోని రావెల్ కోల్ జెడ్పీహెచ్ స్కూల్, ఎల్లంపేట జెడ్పీహెచ్ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాల్లో పర్యటించారు. అనంతరం జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధి లోని అలియాబాద్ మున్సిపాలిటీలో ఉన్న లాల్ గడి మలక్ పేట్ జెడ్పీహెచ్ స్కూల్, అలియాబాద్ ఎంపీపీఎస్ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా శేరిలింగంపల్లి జోన్ లోని పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీల లోని ఇంద్రేశం ఎంపీయుపీ స్కూల్, ఇస్నాపూర్ జెడ్పీహెచ్ స్కూల్, చిట్కూల్ ఎంపీపీ స్కూల్ లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి, భద్రతా పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. సైబరాబాద్ సీపీ వెంట డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., శేరిలింగంపల్లి డిసిపి సీ. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., కుత్బుల్లాపూర్ ఇన్ ఛార్జ్ డిసిపి సాయి మనోహర్, ఎస్బీ డిసిపి సుధీంద్ర, క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి, డబ్ల్యు అండ్ ఎస్ డబ్ల్యూ డిసిపి సృజన కరణం, పీడీ సెల్ ఏడీసీపీ సత్యనారాయణ, కుత్బుల్లాపూర్ ఏడీసీపీ పురుషోత్తం, శేరిలింగంపల్లి ఏడీసీపీ ఉదయ్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగి రెడ్డి, మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి ఉన్నారు.

